GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 93 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 07-12-2024 | పేజీలు : 3

పెద్దపల్లి ఎంపీ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్

టి మీడియా, డిసెంబర్ 6.హైదరాబాద్ బ్యూరో:

పెద్దపల్లి ఎంపీ ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. తన నామినేషన్‌ను అకారణంగా రిజెక్ట్ చేశారని.. ఆ తర్వాత పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించారని స్వతంత్ర అభ్యర్థి, న్యాయవాది పులిపాక రాజ్‌కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ నాయకుడు గడ్డం వంశీ ఎన్నిక చెల్లదని.. పెద్దపల్లిలో ఎంపీ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని తన పిటిషన్‌లో పులిపాక రాజ్‌కుమార్ కోరారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీలను పార్టీ చేస్తూ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఈపీ 31/2024 ద్వారా ఈ పిటిషన్ దాఖలు అయింది.

నేరాలు అరికట్టడంలో... సరికొత్త వ్యూహాలు

సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా,డిసెంబర్ 6,హైద్రబాద్ బ్యూరో :



సమాజంలో కొత్త పుంతలు తొక్కుతున్న నేరాలను అరికట్టడంలో సరికొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు శాఖకు సూచించారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ మహమ్మారిని నిరోధించడానికి పోలీసు శాఖలో సుశిక్షితులైన వారితో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని, పోలీస్ రైజింగ్ డేను స్మరిస్తూ, ప్రజా సేవ కోసం ఎక్కువ సమయం విధి నిర్వహణలో ఉంటున్న హోంగార్డులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పలు వరాలను ప్రకటించారు.ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా హోం శాఖ విజయాలపై నెక్లెస్ రోడ్డు హెచ్ఎండీఏ మైదానంలో నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి గారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితో కలిసి పాల్గొన్నారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు, డాగ్ స్క్వాడ్‌లు ఇచ్చిన ప్రదర్శనలను తిలకించారు. ఆయా విభాగాలు వినియోగించే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన పరికరాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ట్రాఫిక్అసిస్టెంట్స్‌గానియమితులైన ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు నియామక పత్రాలనుఅందించారు.అనంతరం ముఖ్యమంత్రి సదస్సును ఉద్దేశించిప్రసంగిస్తూ...గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిరోధించడంలో కొంత ప్రగతి సాధించినప్పటికీ ప్రస్తుత చర్యలు సరిపోవు. మరింత కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ వంటి కేసుల్లో న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడే విధంగా స్పెషల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి సుశిక్షితులైన అధికారులను నియమించాలి. ఈ కేసుల కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం.

హైదరాబాద్ నగరంలో ప్రధానంగా కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన అవసరం ఎంతో ఉంది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ట్రాన్స్ జెండర్లు అడుక్కునే దృశ్యాలను గమనించి, వారు ఆత్మగౌరవంతో బతకడానికి, జనజీవన స్రవంతిలో చేర్చాలన్న ఉద్దేశంతో ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా విధుల్లోకి తీసుకోవడం జరిగింది. సమాజంలో వారు వివక్షకు గురికావొద్దు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసు ఉన్నతోద్యోగులకు పరిహారం చెల్లిస్తున్నట్టుగానే, హోం గార్డులు ఎవరైనా ప్రమాదవ శాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని నిర్ణయించాం.అలాగే, హోం గార్డులకు రోజుకు 921 రూపాయలు చెల్లిస్తుండగా, ఇకనుంచి 1000 రూపాయలకు పెంపు. వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.100 నుంచి రూ.200 కు పెంపు. ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు అందుతున్నట్టుగా హోం గార్డులకు ఆ సౌకర్యాలు లేని కారణంగా వారి కుటుంబాలను రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు చేస్తాం. ఇవన్నీ జనవరి ఒకటి నుంచి అమలు చేస్తాం.పోలీసు పిల్లలు సైతం ఉన్నతమైన విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లకు తీసిపోకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 50 ఎకరాల్లో పోలీస్ స్కూల్ ప్రారంభిస్తున్నాం. ఎక్కడి నుంచి వచ్చారంటే పోలీస్ స్కూల్ నుంచి వచ్చామని సగర్వంగా చెప్పుకునే స్థాయిలో తీర్చిదిద్దుతాం.సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్న పోలీసు ఉద్యోగం అంటే మీకు ఉపాధి కాదు. ఇదొక భావోద్వేగం. ప్రభుత్వ ప్రతిష్టను కాపాడే బాధ్యత మీపైన ఉంది. ప్రెండ్లీ పోలీసు అంటే... బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి. బాధితులు, అన్యాయానికి గురైన వారి పట్ల గౌరవంగా వ్యవహరించాలి. కబ్జాలు, హత్యలు, ఆర్థిక నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి. నేరగాళ్లకు ప్రొటోకాల్ పాటిస్తే మీరు మీ విధులను నిర్వర్తించలేరు. సమాజంలో ఎక్కువ సేవలు అందిస్తున్నది పోలీసులే. అలాగే ఎక్కువ విమర్శలు ఎదుర్కోనేది కూడా పోలీసులే. యూనిఫామ్ ఫోర్స్ అంటే క్రమశిక్షణతో ఉండాలి. మీకేవైనా సమస్యలు ఉంటే వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజల సమస్యలను పరిష్కరించే మీకు సమస్యలు ఉండొద్దు... అని ముఖ్యమంత్రి గారు వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు హోం శాఖ కార్యదర్శి, డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, ఆయా విభాగాల అధిపతులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తొలి సమావేశంలోనే షిండే అంగీకరించారు

దేవేంద్ర ఫడ్నవీస్

టి మీడియా, డిసెంబర్ 6,ముంబై:

మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఆ రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం సాయంత్రం ముంబైలోని ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే అజిత్ పవార్‌లు కూడా ప్రమాణం చేశారు. ఇక సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత ఫడ్నవీస్ తొలిసారి ఓ జాతీయ మీడియా ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా ఏక్‌నాథ్ షిండే గురించి ప్రస్తావించారు.ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి విజయం అనంతరం జరిగిన తొలి సమావేశంలోనే బీజేపీ నేత సీఎంగా ఉండేందుకు ఏక్‌నాథ్ షిండే అంగీకరించారని స్పష్టం చేశారు. అయితే, షిండే ప్రభుత్వంలో భాగం కాకూడదని, మహాయుతి కూటమి ప్రభుత్వం సజావుగా సాగేందుకు నాయకత్వం వహిస్తే చాలని శివసేనలోని ఓ వర్గం భావించినట్లు చెప్పారు. అదే సమయంలో షిండేనే సీఎంగా ఉండాలని మరో వర్గం కోరుకున్నట్లు తెలిపారు. షిండేజీతో తనకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉందని ఫడ్నవీస్ తెలిపారు. ప్రమాణ స్వీకారానికి రెండు రోజుల ముందే ఆయనతో భేటీ అయినట్లు చెప్పారు. అప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం అంశాలపై చర్చించినట్లు వివరించారు. ఆ భేటీలోనే ఉపముఖ్యమంత్రిగా ఉండేందుకు షిండే అంగీకరించారని ఫడ్నవీస్ వెల్లడించారు.ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. కూటమిలోని బీజేపీకి 132 సీట్లతో అధిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ క్రమంలో సీఎం ఎవరన్నదానిపై కూటమి నేతలు తీవ్రంగా చర్చలు జరిపారు. ఫడ్నవీస్‌నే సీఎంగా చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది. అయితే, ఇన్నిరోజులూ సీఎంగా చేసిన షిండే ఇప్పుడు డిప్యూటీ సీఎం పదవిని అంగీకరించలేదని వార్తలు వచ్చాయి. దీంతో కూటమిలో విభేధాలు మొదలయ్యాయంటూ విపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేశాయి. వాటన్నింటికీ చెక్‌పెడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది.

హైపర్‌లూప్ రైలు.. విమానం కంటే స్పీడు..

గంటకు 1200 కి.మీ వేగం!

టీ మీడియా ,ఆత్మకూరు 6, ఢిల్లీ బ్యూరో:



భారతీయ రైల్వే క్రమంగా పురోగమిస్తోంది. దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కొనసాగుతోంది. త్వరలో బుల్లెట్ రైలు కూడా అందుబాటులోకి రానుంది. త్వరలో హైపర్‌లూప్ రైలు అందుబటులోకి తీసుకువచ్చేందుకు పనులు వేగవంతం అవుతున్నాయి. ఇందుకోసం 410 కి.మీ మేర ట్రాక్‌ను సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ హైపర్‌లూప్ ట్రాక్ వీడియోను షేర్ చేశారు. ఈ ట్రాక్‌ను రైల్వే బృందం, ఐఐటి మద్రాస్ రెండూ అభివృద్ధి చేశాయి.హైపర్‌లూప్ రైలు అత్యంత వేగవంతమైన రైలు. ఇది ట్యూబ్ వాక్యూమ్ ద్వారా నడుస్తుంది. ఇందులో మాగ్నెటిక్ టెక్నాలజీని ఉపయోగించారు. ట్యూబ్‌లో గంటకు 1100 నుంచి 1200 కి.మీ వేగంతో రైలు నడుస్తుంది. భారతీయ రైల్వే అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ రైలు గరిష్ట వేగం గంటకు 600 కి.మీ. దీంతో విద్యుత్ వినియోగం కూడా తగ్గుతుంది. తద్వారా కాలుష్యం కూడా తగ్గుతుంది.వేగవంతమైన ప్రయాణం చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. వేగం పరంగా ఈ రైలు బుల్లెట్ రైలును అధిగమించనుంది. హైపర్‌లూప్ రైలు 1100 కిలోమీటర్ల వేగంతో సులభంగా ప్రయాణించేలా రూపొందించబడింది. ఈ రైలు ఢిల్లీ – పాట్నా మధ్య దూరాన్ని ఇక గంటలో చేరుకోనుంది.దేశంలోనే తొలి హైపర్‌లూప్ రైలు ముంబై–పుణె మధ్య నడపనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ముంబై నుంచి పూణె దూరం కేవలం 25 నిమిషాల్లోనే చేరుతుంది. ప్రస్తుతం రైలులో ఈ రెండు నగరాల మధ్య దూరాన్ని అధిగమించేందుకు 3 నుంచి 4 గంటల సమయం పడుతోంది. అయితే, ఈ రైలు టిక్కెట్టు విమాన ప్రయాణం మాదిరిగానే ఉండే అవకాశం ఉంది.

బ్యాంకు ఖాతాకు 4 నామినీలు

లోక్‌సభలో బిల్లు ఆమోదం!

టీ మీడియా ,ఆత్మకూరు 6, ఢిల్లీ బ్యూరో:

బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు డిసెంబర్ 3న లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లు ఒక బ్యాంకు ఖాతాలో 4 నామినీలను జోడించడానికి అందిస్తుంది. కొత్త బ్యాంకింగ్ చట్టం బిల్లులో డిపాజిటర్లకు మెరుగైన రక్షణ, ప్రైవేట్ బ్యాంకుల్లో మెరుగైన సేవలందించే అంశాలు కూడా ఉన్నాయి. క్లెయిమ్ చేయని షేర్లు, బాండ్‌లు, డివిడెండ్‌లు, వడ్డీ లేదా రిడెంప్షన్ ఆదాయాలను విద్య నిధికి బదిలీ చేయడానికి బిల్లు సులభతరం చేస్తుంది. ఇది పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతుంది. బదిలీ, వాపసు క్లెయిమ్‌ల కోసం సౌకర్యాన్ని అందిస్తుంది.బిల్లులోని ఇతర ముఖ్యమైన సవరణలు బ్యాంక్ డైరెక్టర్ల కోసం

మిగతా 3లో..

కాంగ్రెస్ ఎంపీ సీటు కింద రూ.500 నోట్ల కట్ట

విచారణకు ఆదేశించిన రాజ్యసభ ఛైర్మన్

టి మీడియా, డిసెంబర్ 6.ఢిల్లీ:

కాంగ్రెస్ సభ్యుల బెంచ్‌పై కరెన్సీ నోట్ల గుట్టు రట్టు కావడంపై రాజ్యసభలో దుమారం మొదలైంది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంఖర్ ఈ సమాచారం ఇవ్వడంతో రాజకీయ రచ్చకు దారి తీసింది. ప్రస్తుతం తెలంగాణ నుంచి కాంగ్రెస్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వీకి సంబంధించిన సీటు నంబర్ 222 కింద రూ.500 నోట్ల కట్ట కనిపించింది. అదే సమయంలో తన వద్ద రూ.500 నోటు మాత్రమే ఉందని సింఘ్వీ చెబుతున్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు ఛైర్మన్ ధంఖర్ ఆదేశించారు.రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ సీటు కింద నోట్ల కట్ట దొరికిందన్న దానిపై సభలో తీవ్ర దుమారం చెలరేగింది. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ సీటు కింద నుంచి నోట్ల గుట్టు దొరికిందని రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్‌ఖర్ పేర్కొన్నారు. నిన్న సెక్యూరిటీ తనిఖీల్లో సింఘ్వీ సీటు కింద నోట్ల కట్ట దొరికిందని చెప్పారు. ఒకవైపు అదానీ అవినీతిపై చర్చ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంటే, అదే కాంగ్రెస్‌పైకి భారతీయ జనతా పార్టీ విరుచుకుపడేందుకు నోట్ల కట్ట ఒక అస్త్రంగా మారింది. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వి కౌంటర్ ఇచ్చారు.తనపై వచ్చిన ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ఖండించారు. కేవలం ఒకే 500 నోటును తీసుకుని సభలోకి వెళ్లానని, సరిగ్గా మధ్యాహ్నం 12.57కి సభలో వెళ్లా.. మధ్యాహ్నం 1.30 వరకు ఎంపీ అయోధ్య రామిరెడ్డితో కలిసి పార్లమెంటు క్యాంటీన్‌లో ఉండి వెళ్లిపోయానని సింఘ్వి స్పష్టం చేశారు. దీనిపై కూడా ఛైర్మన్ విచారణ జరిపించాలని సింఘ్వీ అన్నారు.వాస్తవానికి, డిసెంబరు 5న సభ వాయిదా పడిన తర్వాత సీటు నుంచి రూ.500 నోట్ల కట్ట కనిపించిందని ధంఖర్ సభకు తెలియజేశారు. సీటు నంబర్ 222 నుండి బయటపడిందని, ఇది తెలంగాణ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుడు అభిషేక్ మను సింఘ్వి స్థానం. దీనిపై విచారణ చేపట్టినట్లు ధంఖర్ సభలో ప్రకటించారు. దీనిపై విపక్ష కాంగ్రెస్ సభ్యులు రభస సృష్టించారు.ఈ వ్యవహారంపై విచారణ జరుగుతోంది. కాబట్టి విచారణ పూర్తయి వాస్తవికత తేలే వరకు ఎవరి పేరునూ తీసుకోవద్దని ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే అన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ.. ఒక సీటు నుంచి వచ్చి ఆ సీటును సభ్యుడికి కేటాయించినప్పుడు ఆయన పేరు తీసుకోవడంలో తప్పేముందన్నారు.నగదు రికవరీ ఘటనపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ నగదు రికవరీ అంశం పార్లమెంటు గౌరవానికి సంబంధించినదని అన్నారు. ఈ ఘటన పార్లమెంటు గౌరవంపై దాడి. ఈ విషయంలో న్యాయమైన, సరైన విచారణ జరుగుతుందని విశ్వసిస్తున్నానన్నారు. అదే సమయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ నోట్ల రికవరీ వెనుక పెద్ద కుట్ర దాగి ఉందా? అన్న అనుమానం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో అతిపెద్ద సేఫ్టీ సెంటర్

- ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ

టి మీడియా, డిసెంబర్ 6.హైదరాబాద్ బ్యూరో:

ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక పలు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. దాని ద్వారా ఏపీలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థులకూ నైపుణ్యాల శిక్షణ కోసం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే.. గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం మరో డీల్ చేసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా ఏపీ విద్యార్థులకు అవకాశాలు అందించేలా మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో ఒప్పందం కుదుర్చుకున్నారు గూగుల్ ప్రతినిధులు. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం ఏపీ యువతకు గూగుల్ నైపుణ్య శిక్షణ ఇవ్వనుంది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలకు సహకరించనుంది. ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు మంత్రి లోకేశ్?. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10 వేల మందికి గూగుల్ ఎసెన్షియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందన్నారు. సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, జనరేటివ్ ఏఐ వంటి రంగాల్లో గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్‌లు, స్కిల్ బ్యాడ్జ్‌లను గూగుల్ అందజేస్తుందన్నారు మంత్రి లోకేశ్. ఒప్పందానికి ముందు.. సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు గూగుల్ క్లౌడ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, కంట్రీ ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ. గూగుల్, ఏపీ ప్రభుత్వ ఒప్పందం ఒక గొప్ప ముందడుగు అన్నారు సీఎం చంద్రబాబు.

దేశంలోనే తొలి సేఫ్టీ సెంటర్‌హైదరాబాద్‌లో

తెలంగాణ ప్రభుత్వంతోనూ గూగుల్ కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్?లో గూగుల్? సేఫ్టీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ నిర్ణయం తీసుకుంది. ఆసియా పసిఫిక్? రీజియన్?లో జపాన్? తర్వాత రెండో సెంటర్‌గా? గుర్తింపు పొందబోతోంది. దీనికి సంబంధించి గూగుల్ చీఫ్? ఇన్ఫర్మేషన్? ఆఫీసర్? రాయల్? హాన్సెన్? నేతృత్వంలోని ప్రతినిధులు రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మంత్రి శ్రీధర్?బాబు సమక్షంలో సేఫ్టీ ఇంజినీరింగ్? సెంటర్? ఏర్పాటు ఒప్పందంపై సంతకాలు చేశారు. హైదరాబాద్?లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుండడం గర్వంగా ఉందన్నారు సీఎం రేవంత్?రెడ్డి. ఐటీ, ఇన్నోవేషన్? హబ్?లో హైదరాబాద్? లీడర్? అని నిరూపించేందుకు ఈ ఒప్పందమే నిదర్శనమని చెప్పారు. డిజిటల్? స్కిల్? డెవలప్?మెంట్?లో తెలంగాణ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఐటీ, ఐటీ ఇంజినీరింగ్? సర్వీసెస్?లో ప్రపంచ దేశాలకు హైదరాబాద్? గమ్య స్థానమని స్పష్టం చేశారు. అటు.. అత్యాధునిక పరిశోధనతోపాటు ఏఐ టెక్నాలజీ ఆధారంగా సైబర్? సెక్యూరిటీకి గూగుల్? సేఫ్టీ సెంటర్ పరిష్కారాలు చూపిస్తుందన్నారు గూగుల్ ప్రతినిధులు?. మొత్తంగా.. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలతో గూగుల్ కీలక ఒప్పందం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

రోడ్డున పడ్డ మహిళా సర్పంచ్

- గెంటేసిన కుటుంబ సభ్యులు!

టి మీడియా, డిసెంబర్ 6.లేపాక్షి :

రోడ్డున పడ్డారు ఓ మహిళా సర్పంచ్.లి ఆమె గ్రామానికి ప్రధమ పౌరురాలు గ్రామంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపే ఆ మహిళా సర్పంచ్.. అయితేనేం.. ఓ మహిళగా సొంత కుటుంబ సభ్యుల నుంచి సమస్య ఎదురయింది. భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ మహిళా సర్పంచ్‌ను.. భర్త తరపు కుటుంబ సభ్యులు ఇంట్లో నుంచి గెంటేశారు. ఈ అమానుష ఘటన శ్రీసత్య సాయి జిల్లాలో వెలుగు చూసింది.లేపాక్షి మండలం సిరివరం సర్పంచ్ నేత్రావతిని భర్త తరపు కుటుంబ సభ్యులే ఇంట్లో నుంచి గెంటేశారు. అంతేకాదు ఇంటికి తాళాలు వేసి, బయటకు పంపించి రోడ్డు పాలు చేశారు. ఆరు నెలల క్రితం అనారోగ్యంతో సర్పంచ్ నేత్రావతి భర్త శ్రీనివాసులు మృతి చెందారు. భర్త చనిపోయిన దగ్గర నుంచి సర్పంచ్ నేత్రావతికి కుటుంబ సభ్యుల నుంచే సమస్యలు ఎదురయ్యాయి. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న సర్పంచ్ నేత్రావతి.. కుటుంబ పోషణ కోసం తన భర్తకు రావాల్సిన వాటా ఇవ్వాలని కోరుతోంది.అయితే వాటా ఇచ్చేది లేదని, భర్త తరపు బంధువులు ఇంట్లో నుంచి గెంటేశారు. ఆఖరికి సర్పంచ్ నేత్రావతి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినా.. న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తోంది. గ్రామంలో ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ నేత్రావతే.. కుటుంబ సభ్యుల నుంచి సమస్యలు ఎదురవడంతో.. దిక్కుతోచని స్థితిలో పడ్డారు. చేసేదీలేక తాళం వేసి ఉన్న ఇంటి ముందే బైఠాయించింది. నేత్రావతిని సర్పంచిగా చూడకపోయినా.. భర్తను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ సాటి మహిళగా అయినా ఆదుకోవాలని గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులకు సూచించారు.

ఆర్టీసీ ప్రజా పాలన ఉత్సవాలలో పాల్గొన ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

లాభాల బాటలో ఆర్టీసీ రూ.69 లక్షల నుంచి రూ.11 కోట్ల రూపాయలకు చేరిన వనపర్తి డిపో ఆదాయం. ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్లను రద్దు చేసి ఉన్న ఆస్తులను తెగినమ్మిన చరిత్ర బీఆర్ఎస్ పాలకులది.ఆర్టీసీ ప్రజా పాలన ఉత్సవాలలో పాల్గొని వనపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అంతంత మాత్రమ ఆదాయంతో అవస్థలు ఎదుర్కొన్న ఆర్టీసీ నేడు నేడు కోట్ల రూపాయల ఆదాయంతో ముందుకు దూసుకుపోతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ ఆస్తులను తెగ నమ్మి సొమ్ము చేసుకున్నారు. తప్ప ఆర్టీసీ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు.తమ కష్టాలు చెప్పు కునేందుకు కూడా వీలు లేకుండా యూనియన్లను రద్దుచేసి నియంత పాలన కొనసాగించారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే కోట్ల రూపాయల లాభాలను గడుస్తోందని ఆయన అన్నారు.ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని నిరుపేద కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి డిపో నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా అడుగు లేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ఈ క్రమంలోనే ఆర్టీసీలో కొత్తగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారు.అదే విధంగా ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.ఆర్టీసీ కార్మికులకు ఎలాంటి సమస్యలు లేకుండా కడుపులో పెట్టి చూసుకునేందుకు నియోజకవర్గంలో నేనున్నానని ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకు రావాల్సిందిగా ఎమ్మెల్యే కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు జయసుధ మధుగౌడ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, డిపో మేనేజర్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నేతలు గురుకుల బాట

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఐపిఎస్, మాజీ గురుకులాల కార్యదర్శి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని బీఆర్ఎస్వీ నాయకులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన నాయకులు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితితులలో గురుకులాల్లో కానీ, కస్తూర్భా గాంధీ పాఠశాలలో కానీ, గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలో కానీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో కానీ ఫుడ్ పాయిజాన్ జరిగి విద్యార్థులు ఎందరో అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం చాలీచాలని మెస్ చార్జీలు ఇవ్వడంతో విద్యార్థులకు సరిపడా భోజనం అందడం లేదని, పాఠశాలలకు వచ్చే కూరగాయలు, వంట సామాను, బియ్యం ఇవన్నీ కరెక్ట్ గా ఉండాలని, సరిగ్గా వండాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పురుగులు, బొద్దింకలు లేకుండా పుష్టికరమైన భోజనం అందించేలా చూడాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదాని పాఠశాల ప్రిన్సిపాల్ వంట మనుషులకు చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పరిశుభ్రంగా ఉండాలని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో స్టోర్ రూమ్ ను, కూరగాయలు ఉండే గదిని, వండిన భోజనాన్ని, కూరలను చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా ఇంచార్జి శివ యాదవ్,జిల్లా కో ఆర్డినేటర్ హేమంత్, రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్,అమరేందర్, శివ ప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, నవాజ్, షరీఫ్, అఖిలేందర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిటి శ్యామ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్ల శైలన్ కుమార్ పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించుకోవడం జరిగింది అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . డా. బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కచ్చితంగా ఉండాలని, రాజ్యాంగ ముసాయిదాలో చేర్చిన వ్యక్తి అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా, స్వేచ్ఛగా రాజ్యాంగ ఫలాలు అందుకునేలా తీర్చిదిద్దారన్నారు. విద్యా, వైద్యం, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాల్లో రిజర్వేషన్లు ఉన్నాయి కాబట్టే చాలా మంది అభివృద్ధి ఫలాలు అందుకుంటారని వ్యాఖ్యానించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు. అయితే ఈ రోజుకీ చాలా మందికి రాజ్యాంగ ఫలాలను అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని చట్టాలను తెలుసుకొని, వాటి ప్రకారం నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, మండల నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ ఐఎన్టియుసి వక్స్ బోర్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

మూసాపేట మండలం మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.
మహమ్మద్ హుస్సేన్ పల్లి అంబేద్కర్ యువజన సంఘం యూత్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏం దేవన్న యాదవ్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి యాదగిరి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ స్థాయి నాయకులు అందరూ కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఎం దేవన్న యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా. బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు .అంబేద్కర్ యువజన సంఘం అసోసియేషన్ నాయకులు పి యాదగిరి , తుంగని బాలయ్య, కర్రె వెంకటయ్య, కంతలి కాశన్న, గజ్జి ఉత్తన్న. అడివన్న,కంతల నరసింహ. శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఆగపోగుల చాణక్య ఆధ్వర్యంలో పట్టణంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు బండారి కుమారస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సభను దేశ వ్యాప్తంగా ప్రజానీకం మంతా జరుపు కుంటున్నా రని రాజ్యాంగాన్ని కాపాడండి అని కొంత మంది రాజకీయ వక్తలు కుట్రపూరిత ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు.ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, పార్లమెంట్లో అడుగు పెడుతున్నప్పుడు రాజ్యాంగానికి మొక్కి రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తానని ప్రతిజ్ఞ పునిన మహనీయుడు నరేంద్ర మోడీని ఈ దేశంలో ఉత్పత్తి అయిన సమస్త సంపద, సమస్త ప్రజల అవసరాలను తీర్చాలని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలని చెప్పిన మహనీయుడు అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి ఆశయాలని గుర్తు చేసుకొని వాటిని అమలు చేయడం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా సీనియర్ నాయకులు ద్వారాపోగు నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, మామిళ్ళపల్లి రాయన్న సాగర్, నవీన్ చారి,పట్టణ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, జిల్లా ఐటీ సెల్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, పట్టణ కార్యదర్శి కడమంచి శివ,అంజి,శివ, అనిల్ చారి,హేమ వర్ధన్ మరియు ఇతర నాయకులు. పాల్గొన్నారు.

హోంగార్డు నుంచి కానిస్టేబుల్

- ఉద్యోగం సాధించిన మిట్టపల్లి రేణుక

టీ మీడియా,డిసెంబర్ 06,రామగుండం క్రైమ్:

ఆమె ఒక పేదింటి ఆడపడుచు ఆమె ఎలాగైనా ఉద్యోగం సాధించి సమాజంలో ఒక గుర్తింపు తీసుకురావాలని, మధ్య తరగతి కుటుంబము నుండి వచ్చిన అపజయాలను సైతం లెక్క చేయకుండ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ ఆమెలో మానసిక మనోధైర్యాన్ని నింపుకుని సాహసమే ఊపిరిగా మలుచుకుని తమ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో కష్టపడి ఉద్యోగం సాధించి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడం లక్ష్యంతో ఆమెలో ధైర్యాన్ని నింపుకుని పట్టుదలతో ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ మిట్టపల్లి రేణుక.

భర్త ప్రోత్సాహంతోనే ఉద్యోగం

కుటుంబ ప్రస్తావన : తండ్రి మిట్టపల్లి లచ్చయ్య, తల్లి రాజమ్మ,భర్త సతీష్ గ్రామం పెద్దబొంకూర్ చిన్నప్పటి నుంచి ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని డిగ్రీ పూర్తి చేశాక అప్పటి ప్రభుత్వం హోంగార్డ్ రిక్రూట్మెంట్ పడటంపలన అప్లై చేశారు. 2012సంవత్సరంలో హోంగార్డ్ ఉద్యోగం సాధించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ గా విధులు నిర్వహించారు.కాగా 2016 సంవత్సరంలో మరియు 2018 సంవత్సరంలో కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేశారు ఉద్యోగం రాకపోవడంతో.పట్టు వదలని విక్రమార్కునిలా మూడో ప్రయత్నంలో 2022లో పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ రావడంతో అప్లై చేసి ఉద్యోగం సాధించారు.9 నెలల శిక్షణ పూర్తిచేసుకుని.2024 డిసెంబర్ 01 నుంచి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా టిమీడియా దినపత్రికతో వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు నేను చెప్పేది ఒక్కటే మేము స్త్రీలను ఈ సమాజంలో ఉన్నటువంటి వివక్షతను న్యూనతాభావం గా భావించకుండా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముందుగా మహిళలకు కావలసినది ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల నుంచి స్నేహితుల నుండి అన్నివేళలా ఉన్నట్లయితే స్త్రీలు ఎంతటి స్థాయికైనా ఎదిగే ఘనత సాధించే శక్తి స్త్రీలకు ఉంటుంది అన్నారు.

వజ్రాల రమేష్‌కు పితృవియోగం

టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వ వార్డు బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ కు పితృవియోగం. వారి తండ్రి విజయ్ కుమార్ (65) అనారోగ్యంతో గద్వాల్ లో మరణించారు. వారి అంత్యక్రియలు శుక్రవారం గద్వాల జిల్లా గద్వాల్ మండలం గార్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, శ్రీను , రాము, రవి, బాలనాగమ్మ, రేణుక పాల్గొని పూలమాలలతో నివాళులర్పించి వజ్రాల రమేష్ ను ఓదార్చారు.

కాలం తీరిన మందులిచ్చి ప్రాణాలతో చెలగాటం

- గుర్తుపట్టలేని స్థితికి చేరుకున్న యువకుడు..

టీ మీడియా ,డిశంబర్ 6,హైదరాబాద్ :



పాతబస్తీలో అపెండిక్స్ ఆపరేషన్ కోసం ఆస్పత్రిలో సర్ఫరాజ్ అనే యువకుడు చేరాడు. ఆ యువకుడికి ఆపరేషన్ చేసిన డాక్టర్లు కాలం చెల్లిన సెలైన్‌తో పాటు ఇంజెక్షన్లు, మందులు ఇచ్చారు. దీంతో యువకుడి ఆరోగ్యం క్షీణించింది. రోజు రోజుకి ఆ యువకుడి ఆరోగ్యం చేయిదాటిపోవడంతో కుటుంబ సభ్యులకు వైద్యులపై పలు అనుమానాలు వచ్చాయి. మందులపై దృష్టిపెట్టగా 9 నెలల క్రితమే కాలం చెల్లిన మందులు ఇచ్చినట్టు తేలింది. దీంతో ఆధారాలతో సహా మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న ఆల్ఫా ఆస్పత్రిపై సంబంధిత అధికారులతో పాటు పోలీసులు కూడా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే కాలం చెల్లిన మందులు ఇవ్వడంతో యువకుడి మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడింది. ఎవరినీ గుర్తుపట్టలేని స్థితికి చేరుకున్నాడు. ప్రైవేట్ ఆస్పత్రుల ధన దాహానికి ఎందరో పేదలు బలైపోతున్నారు. అధిక బిల్లులు వసూలు చేయడం, బిల్లు కడితే తప్ప మృతదేహాన్ని బంధువులకు అప్పగించకపోవడం వంటివి జరుగుతుంటాయి. అయితే ఈ ఆస్పత్రిలో మాత్రం కాసుల కక్కుర్తితో కాలం చెల్లిన మందులను రోగులకు ఇచ్చి ప్రాణాలతో ఆడుకుంటున్నారు. మందులు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు సరఫరా చేస్తున్నారో నిగ్గు తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

అన్నప్రసాద వంటశాలల ఆధునికీకరణ

- టీవీఎస్ మోటార్స్ సహకారంతో పైలట్ ప్రాజెక్టు

టీ మీడియా ,డిశంబర్ 6,తిరుమల :

తిరుమలలోని వంటశాలల ఆధునికీకరణతో పాటు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదం అందించేందుకు కొత్త పరికరాల ఏర్పాటుకు తితిదే సిద్ధమవుతోంది.ఇందులో భాగంగా పరికరాల యాంత్రీకరణ (మెకనైజేషన్)తో పాటు వంటశాలలను పూర్తిగా మార్చేందుకు టీవీఎస్ మోటార్స్ (టీవీఎస్ఎం)తో ఒప్పందం చేసుకోనుంది. తొలివిడత పైలట్ ప్రాజెక్టు కింద మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ అన్నదాన సత్రం (ఎంటీవీఏసీ)లో పనులు చేపట్టనున్నారు. వైకాపా హయాంలో అన్నప్రసాదాలపై భక్తుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై ప్రత్యేకదృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన సందర్భంగా వంటశాలను ఆటోమేట్ చేసే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు. 30 నిమిషాల్లోనే అన్నప్రసాదాలు అందించే దిశగా పరికరాలు, వంట చేసే ప్రక్రియ, ఆహార పంపిణీ వంటి వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా టీవీఎస్ ప్రతినిధులు అక్టోబరు 24, 25 తేదీల్లో తిరుమలలోని ఎంటీవీఏసీ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్స్, బాహ్యవలయ రహదారిలోని క్యూలైన్లు, కొత్తగా నిర్మించిన వకుళమాత కేంద్రీకృత వంటశాల, పద్మావతి అతిథిగృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంటీవీఏసీ ప్రత్యేక అధికారి అక్కడ ఉన్న పరికరాలు, అన్నప్రసాదం తయారీ విధానాన్ని టీవీఎస్ ప్రతినిధులకు వివరించారు.తితిదేకు సహకారం: అధికారులతో చర్చించిన తర్వాత అక్కడ ఎంటీవీఏసీలో పైలట్ ప్రాతిపదికన ఆధునికీకరణ, మెకనైజేషన్ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. తితిదేతో ఎంవోయూ చేసుకునేందుకు టీవీఎస్ఎం ముందుకొచ్చింది. తిరుమల శ్రీవారి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించేందుకు 2011లో ఎంటీవీఏసీని నిర్మించారు. అన్నప్రసాద వంటశాలను పూర్తిగా ఆధునికీకరించేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదలను, డిజైన్లను టీవీఎస్ఎం అందించనుంది. పరికరాలను సరఫరా చేసే గుత్తేదారులను గుర్తించి తితిదేకు సమాచారం ఇవ్వనుంది. వంటశాలను పూర్తిగా మార్చే నైపుణ్యం ఉన్న కన్సల్టెంట్లను టీవీఎస్ఎం చూడనుంది. వీరికి నిధులను ఆ సంస్థే భరిస్తుంది. ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో టీవీఎస్ఎంతో ఒప్పందం చేసుకునేందుకు తితిదే సిద్ధమైంది.

నాణ్యమైన అన్నప్రసాదం

అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల భక్తులకు సకాలంలో నాణ్యమైన అన్నప్రసాదాన్ని అందించేందుకు ఆస్కారం ఉంది. ఇప్పటికే అన్నదానంలో నాణ్యతను పెంచేందుకు తితిదే అధికారులు తెలుగు రాష్ట్రాల రైస్‌మిల్లర్ల సంఘం నుంచి నేరుగా బియ్యం సేకరిస్తోంది. గతంలో విరిగిన, దెబ్బతిన్న, రంగుమారిన, సుద్ద ఉన్న బియ్యం 47.5% ఉన్నా అంగీకరించేవారు. ఇప్పుడు 26.5 శాతానికి తగ్గించారు. దీనివల్ల నాణ్యమైన బియ్యం రావడానికి ఆస్కారం ఏర్పడింది.

చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

టీ మీడియా ,అమరచింత 6, అమరచింత:

మక్తల్ నియోజకవర్గం అమరచింత మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన 53 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి/షాదీముభారక్ చెక్కులను అందజేసి మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎలక్షన్లో హామీ ఇచ్చిన ప్రకారంగా కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇస్తున్నట్టు అర్హులైన ప్రతి బీదవానికి ఈ చెక్కులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని వీటి కోరక మధ్యవర్తులు లేకుండా ప్రతి ఒక్కరూ మీ అప్లికేషన్లు ప్రత్యేక కౌంటర్లు ఇవ్వవలసిందిగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్, అయూబ్ ఖాన్, తిరుమలేష్ మహేందర్ రెడ్డి, అరుణ్, మహంకాళి విష్ణు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల గదుల నిర్మాణం కోరిన విద్యార్థులు

టీ మీడియా ,ఆత్మకూరు 6, ఆత్మకూరు:

అమరచింత మండలం సింగంపేట గ్రామంలో 12 లక్షలతో అంగన్వాడి భవనం భూమి పూజ కు వచ్చిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సింగంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు టీచర్లు ఎమ్మెల్యే కి పాఠశాలకు మూడు గదులు మరియు కాంపౌండ్ వాల్ కొరకు వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే విద్యార్థుల హామీ ఇస్తూ త్వరలో మీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని చూసి మూడు గదులు మరియు కాంపౌండ్ వాల్ ఖచ్చితంగా కట్టిస్తానని విద్యార్థులకు మాటిచ్చారు.

అం

సివిల్ సర్వీస్ అభ్యర్థుల నిరసన

- పోలీసులు లాఠీచార్జ్

టి మీడియా, డిసెంబర్ 6.పాట్నా:

సివిల్ సర్వీస్ అభ్యర్థులు నిరసన చేపట్టారు. కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్ష సాధారణీకరణను వ్యతిరేకించారు. ఈ పరీక్షలో మార్పులు చేయవద్దని, పాతపద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సివిల్ సర్వీస్ అభ్యర్థులు నిరసనకు దిగారు. బెయిలీ రోడ్‌లోని బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) ఎదుట ఆందోళన చేపట్టారు. 70వ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను నార్మలైజ్ చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. నిరసనకు దిగిన సివిల్ సర్వీస్ ఔత్సాహిక అభ్యర్థులను చెదరగొట్టారు.మరోవైపు బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) దీనిపై స్పందించింది. నార్మలైజేషన్ కోసం కమిషన్ ఎలాంటి ప్రణాళిక ప్రకటించలేదని కార్యదర్శి స్పష్టం చేశారు. దీని గురించి వస్తున్న పుకార్లను కొట్టిపారేశారు. అభ్యర్థులు ఆందోళన వీడి ప్రిపరేషన్‌పై దృష్టిసారించాలని సూచించారు.

జక్రాన్ పల్లి విమానాశ్రయం..

- ప్రతిపాదనలు రాలేదన్న కేంద్ర మంత్రి

టి మీడియా, డిసెంబర్ 6.నిజామాబాద్:

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జక్రాన్ పల్లి వద్ద నిర్మించాలన్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ల నిర్మాణానికి స్థల అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ తెలిపారు. లోక్ సభలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అడిగిన ప్రశ్నకి ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా విమానాశ్రయాల నిర్మాణానికి ఆరుచోట్ల ఫ్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని, అందులో భాగంగా వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్, నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్టు గుర్తించిందని తెలిపారు. ఈ మూడుచోట్ల ఎయిర్ పోర్టులు నిర్మించాలంటే అబ్బకిల్ లిమిటేషన్ సర్వీ సెస్ సర్వే (ఓఎల్ఎస్) నిర్వ హించి, కేంద్ర పౌర విమానయానశాఖ, ఇతర రెగ్యులేటరీ, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు తీసుకోమని తెలంగాణ ప్రభుత్వానికి ఏఏఐ సూచించిందని మంత్రి పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి తో భేటీ అయిన ఎంపీ అర్వింద్

ఇదే అంశంపై శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును వారి కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి, అనుమతుల జాప్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, అందుకు స్థలం అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, ఏళ్లుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్ లో ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ%% ఓఎల్ఎస్ సర్వే చేస్తే ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభమవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపిన తరువాత అతి త్వరగా జక్రాన్ పల్లిలో విమానాలు దిగే ఆస్కారం ఉందన్నారు. ఏళ్లుగా సర్వే పెండింగ్ లో ఉంటే గత సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విమానాశ్రయ ఏర్పాటు అంశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవ తీసుకొని కేంద్రానికి త్వరగా ప్రతిపాదనలు పంపాలన్నారు.

హెూంగార్డులకు భారీగా జీతాలు పెంపు

టి మీడియా, డిసెంబర్ 6.హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ప్రజా పాలన– విజయోత్సవ వేడుకల సందర్భంగా రేవంత్ రెడ్డి ఈరోజు మరో శుభవార్త చెప్పారు. హెూంశాఖ ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన విజయోత్సవ వేడుకల సందర్భంగా హెూంగార్డులకు రేవంత్‌రెడ్డి శుభవార్త అందించారు.తెలంగాణ హెూంగార్డుల జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. హెూంగార్డుల రోజువారీ భత్యాన్ని రూ.920 నుంచి రూ.1000కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే వీక్లీ పరేడ్ అలవెన్సులను రూ.100 నుంచి రూ.200కి పెంచుతున్నట్లు తెలిపారు. పెరిగిన ఈ వేతనాలు జనవరి నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.అలాగే హెూంగార్డులు విధి నిర్వాహణలో ప్రాణాలర్పిస్తే వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు.పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు.

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

టీ మీడియా,డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :

కేతేపల్లి గ్రామానికి చెందిన బాలమ్మ (70 సం) అనే మహిళా వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో రక్తం తక్కువగా ఉన్న కారణంగా అడ్మిట్ కావడం జరిగింది. ఆమెకి ఓ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్స్ తెలుపగా, జీవీకే ఈఎంఆర్ఐ లో ఎఫ్టైచ్ఎస్ పైలట్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ కే. కమల్ ఉదిన్ నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమెకి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేష్ యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ మహిముద్ పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి

టీ మీడియా, డిసెంబర్ ,6, వనపర్తి బ్యూరో :

గంధం.రాజు కూతురు అక్షిత వివాహం చావళ్ళ.నాగరాజు కుమారుడు హంసత్ తో లక్ష్మి పద్మావతి గార్డెన్ నందు జరిగింది.ఈ వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వేముల.బాలిశ్వర్ కూతురు వివాహం అభిలాష్ తో ఆర్.జి గార్డెన్ నందు జరిగింది.ఇట్టి వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఆర్.బి ఆంజనేయులు గారి కుమారుణ్ణి నిశ్చితార్థం డాక్టర్ శిరీష తో కళ్యాణ సాయి గార్డెన్ లో జరిగింది .ఇట్టి శుభకార్యానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

వసతి గృహంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

టీ మీడియా ,డిశంబర్ 6:ధర్మారం:

మండలం మల్లాపూర్ లొని సాంఘిక సంక్షేమ గురుకుల వసతి గృహంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. ప్రిన్సిపల్ దేవసేన ఆధ్వర్యంలో, మహానీయులు, రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటి సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు దేవసేన మాట్లాడుతూ.ప్రతి ఒక్క విద్యార్థి అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకొని ముందుకు నడవాలని, సమ సమాజ నిర్మాణంలో బాబా సాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించారని,డా అంబేద్కర్ అందరికీ సమానవిద్య,ఉపాధి,రక్షణ,నివాసం భావా ప్రకటన,సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ శ్రీలత,ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమిటి చైర్మన్ సత్రాజుల సుమన్,మాజీ చైర్మన్ సుంచు మల్లేశం, గంధం నారాయణ,బొల్లి నందం,మాచర్ల కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా పంచమి తీర్థం

టి మీడియా, డిసెంబర్ 6,తిరుపతి :

కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం (చక్రస్నానం) వేడుకగా జరిగింది. ఉదయం ఆలయ మాఢవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. రూ.1.11 కోట్ల విలువ చేసే మూడు కేజీల బరువైన బంగారు పాండియన్ కిరీటం, డైమండ్ నెక్లెస్, రెండు డైమండ్ గాజులు, డైమండ్ కమ్మల జత, బంగారు గజలక్ష్మి పథకం సారెను తిరుపతి పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు ఆధ్వర్యంలో అలంకరించారు. ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య స్నపన తిరుమంజనం జరిగింది. అమ్మవారికి అలంకరించిన వడ్ల గింజలు, పసుపు గడ్డలు, వట్టి వేరు, బ్లాక్ గ్రేప్స్, రోజ్ పెడల్స్, తులసి మాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రి 7.30 గంటలకు బంగారు తిరుచ్చిపై అమ్మవారిని ఊరేగించారు. రాత్రి 10 నుంచి 11 గంటల మధ్య శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం నిర్వహించారు. నవంబర్ 28 నుంచి ప్రారంభమైన అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు పంచమి తీర్థంతో విజయవంతంగా ముగిశాయని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయ్యర్, చిన్న జీయ్యర్, టిటిడి చైర్మన్, ఇఒ దంపతులు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

టీ మీడియా డిశంబర్ 6, ఎండపల్లి:

మండల కేంద్రంలో ని తహసీల్దార్ కార్యలయం వద్ద మాల సంఘం నాయకులు డా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.సమ సమాజ నిర్మాణంలో బాబా సాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించారని,డా అంబేద్కర్ అందరికిసమానవిద్య, ఉపాధి,రక్షణ, నివాసం, భావాప్రకటన, సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అనికొనియాడారు.ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల తిరుపతి,బంద్ర.గంగాధర్, దేవి రవీందర్,దేవి అనిల్ కుమార్,రాజలింగయ్య,స్వామి జూపాక నరేష్ దేవి చందు, కారెంగుల శ్రీనివాస్,బోలెడ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సనాతనం కాదు, సమధర్మం కావాలి

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు

టి మీడియా, డిసెంబర్ 6,అమరావతి బ్యూరో :

ప్రజలకు కావాల్సింది సనాతనం ధర్మం కాదని, సమధర్మం అని అంబేద్కర్ సాక్షిగా ఎలుగెత్తి చాటాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు కోరారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడానికి, కుల వ్యవస్థ నిర్మూలనకు, కుల అంతరాలకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని కళాక్షేత్రం వద్ద ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%% సంపూర్ణ కుల నిర్మూలన సాధనకుప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేయాల్సిన అవసరం ప్రస్తుతం ఉందన్నారు. రాష్ట్రంలో కులాంతరాలు, విద్వేషాలు, అత్యాచారాలు పెరిగాన్నారు. అంటరానితనం ఇంకా కొనసాగుతుందని తెలిపారు. కులవ్యవస్థను మరింత భలపరచడానికి లేని పవిత్రను ఆపాదించి సనాతన ధర్ మం పేరుతో కుల వ్యవస్థను కొనసాగించాలని దుష్టప్రయత్నం జరుగుతుందన్నారు. ఇది అంబేద్కర్‌కు తీవ్రమైన అపచారం అవుతుందని చెప్పారు. టిటిడిలో సనాతన ధర్మం పేరుతో హిందువులు తప్ప మిగిలిన వారు ఉండకూడదనే కొందరంటున్నారని చెప్పారు. వీళ్లు హిందువుల్లో ఉన్న అసమానతలను తొలగించడానికి ఏం ప్రయతుం చేస్తున్నారని ప్రశ్నించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై గౌరవ హత్యలు పేరుతో సొంత కుటుంబ సభ్యులనే హత్యలు చేస్తుంటే దీని భలపరుస్తారా లేక వ్యతిరేకిస్తారా అనేది స్పష్టం చేయాలన్నారు. టిటిడిలో హిందువులే ఉండాలంటున్నారని చెప్పారు. అయితే టిటిడిలో దళితులకు స్థానం లేదన్నారు. పూజారులుగా పనికిరారని, గర్భగుడిలోకి ప్రవేశం లేదన్నారు. మతం చిచ్చు రేపడానికి టిటిడిని ఒక సాధనంగా వాడుకుంటున్నారని చెప్పారు. మతోన్మాధ సంస్థలు రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోవడానికే హిందూ మతాన్ని వాడుకుంటున్నారు. హిందూ మతంపై వాళ్లకు అభిమానం లేదన్నారు. అణగారిన కులాలను అనగదొక్కడానికి, అగ్రకులాల దురహంకారాన్ని కొనసాగించడానికి, నశించిపోయిన ప్యూడల్ వ్యవస్థను పునరుద్ధరించడానికి మాత్రమే ఆశక్తినిచూపిస్తున్నారనిచెప్పారు. అలాంటి శక్తులను అనగదొక్కి కుల వ్యవస్థను నిర్మూలించేందుకు, సమాన ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాధ్రి మాట్లాడుతూ%% దేశంలో రాజ్యాంగాన్ని కాకుండా మను సంస్మృతినిఅమలు చేసేందుకు మనువాదులు ప్రయత్నిస్తున్నారన్నారు. అలాంటి వారి చర్యలను వ్యతిరేకించాలని కోరారు. రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలన్నారు. మనువాదులు పెంచి పోషిస్తున్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేయాలన్నారు. వారి నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే ప్రధాన లక్ష్యంతో కెవిపిఎస్ పనిచేస్తుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, దప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి క్రాంతి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామను సుమమాల అధ్యక్షులు కె.భాస్కరరావు, విగ్రహ కమిటీ సభ్యులు శామ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సంత భూమి ని మున్సిపాలిటీకి ఇప్పించాలి

- సంత పరిరక్షణ సమితి సభ్యులు
- సానుకూలంగా స్పందించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టి మీడియా, డిసెంబర్ 6.హైదరాబాద్ :

దేశంలోని అతిపెద్ద సంతగా పేరుగాంచిన పెబ్బేరు సంత,ఇట్టి భూమి సుగురు సంస్థాన దీశులు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి 30.19 గుంటల భూమి ఇవ్వడం జరిగింది కానీ కొంతమంది అండదండలతో కొంతమందికి ఓ ఆర్ సి ఇవ్వడం జరిగింది ఇట్టి విషయాన్ని ఈరోజు ప్రజాభవన్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారికి ఇట్టి పెబ్బేరు సంత స్థలాన్ని పెబ్బేరు మున్సిపాలిటీకి ఇవ్వాలని దీని ద్వారా సంత ద్వారా రెండువేల కుటుంబాలు పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు జీవిస్తున్నారని ఎన్నో రాష్ట్రాల నుంచి ఈ సంతలో వ్యవసాయ ఉత్పత్తులు అనేక విధాలుగా వ్యాపారం నడుస్తుందని తదితర అంశాలను వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం తెలపడం జరిగింది. ఇట్టి విషయాన్ని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు స్పందిస్తూ ఉన్నత అధికారులకు ఇట్టి విషయాన్ని తమ ద్వారా తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్.పెబ్బేరు సంత పరిరక్షణ సమితి సభ్యులు గోనెల బాలస్వామి సాయి రెడ్డి సహదేవుడు సంత పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాకు 4 నామినీలు

లోక్‌సభలో బిల్లు ఆమోదం!

గణనీయమైన వడ్డీని అందుకోవడం గురించి కూడా ఉన్నాయి. దాదాపు ఆరు దశాబ్దాలుగా ఎలాంటి మార్పు లేకుండా ఉన్న ఈ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచాలనే నిబంధన బిల్లులో ఉంది.

4 నామినీలకు ఈ సౌకర్యం ఎందుకు?

కోవిడ్ 19 మహమ్మారి కారణంగా ఏర్పడిన సమస్యల తర్వాత బ్యాంకింగ్ చట్ట సవరణ బిల్లులో ఈ ప్రధాన మార్పులు చేశారు. ఇప్పుడు ఒక నామినీకి బదులుగా 4 నామినీలు యాడ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. ఖాతాదారుడు మరణించిన తర్వాత డబ్బు ఉపసంహరణను సులభతరం చేయడం దీని ఉద్దేశ్యం.

4 నామినీ ఎంపిక ఎలా పని చేస్తుంది?

డిపాజిటర్లు ఏకమొత్తం నామినేషన్‌ను ఎంచుకోవడానికి బిల్లు అనుమతిస్తుంది. నామినీకి నిర్ణీత శాతం షేర్లు లేదా సీక్వెన్షియల్ నామినేషన్ కేటాయించబడిన చోట నామినీ వయస్సు ప్రకారం బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తం అందిస్తారు. ఈ మార్పు హెూమ్ లోన్‌లకు యాక్సెస్‌ను సులభతరం చేస్తుందని, బ్యాంకింగ్ ప్రక్రియలలో ఆలస్యం తగ్గుతుందని భావిస్తున్నారు.బిల్లు ఆమోదం పొందిన తర్వాత బ్యాంకులు తమ నివేదికలను ప్రతి శుక్రవారం కాకుండా ప్రతి పక్షం రోజుల చివరి రోజున రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పిస్తాయి. దీనితో పాటు నోటిఫై చేయని బ్యాంకులు మిగిలిన నగదు నిల్వలను నిర్వహించాలి. సెంట్రల్ కో–ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌ను రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో పనిచేయడానికి కూడా బిల్లు అందిస్తుంది.బిల్లులో మరో ముఖ్యమైన మార్పు చేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇప్పటి వరకు ఏడేళ్లపాటు ఖాతాలో ఎలాంటి లావాదేవీలు లేకుంటే అది ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ సవరణ తర్వాత ఖాతాదారుడు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ నుండి మొత్తం రీఫండ్‌ను క్లెయిమ్ చేయవచ్చు.

ఏపీ, తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు..

టీ మీడియా.డిసెంబర్ 6.హైద్రబాద్ బ్యూరో :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని డిసెంబర్ 7 వరకు ఇది అల్పపీడనంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.దీని ప్రభావంతో రెండు, మూడు రోజుల పాటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తిరుపతి, చిత్తూరు, అన్నమయ జిల్లాల్లోనూ పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇది పశ్చిమ–వాయువ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతం దాటి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు–శ్రీలంక తీరానికి చేరుకుంటుందని అంచనా వేశారు.

తెలంగాణలోనూ..

తెలంగాణలోనూ రానున్న మూడు రోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతారవణ కేంద్రం అంచనా వేసింది. ఎలాంటి హెచ్చరికలు లేవని స్పష్టం చేసింది. అయితే చాలా చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని ఐఎండీ అంచనా వేస్తోంది.

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సిట్

టి మీడియా, డిసెంబర్ 6,అమరావతి :

ఏపీలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సిట్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్‌కు ఏపీ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు అశోక్ వర్ధన్, బాలసుందర రావు, గోవిందరావు, రత్తయ్య, చీఫ్ సహా ఆరుగురితో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. పీడీఎస్ రైస్ ఎగుమతిని వ్యవస్థీకృత నేరంగా పరిగణించిన ఏపీ ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసింది. మొత్తం 13 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా సిట్ విచారణ జరపనుంది. సిట్ నివేదికను ప్రతి పదిహేను రోజులకు ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో నమోదైన ఎఫ్ఐఆల ఆధారంగా విచారణ జరగనుంది.పీడీఎస్ రైస్ రవాణా జరిగిన విధానంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఆఫ్రికా దేశాలకు ఎగుమతులపై సిట్ పూర్తి విచారణ చేయనుంది. పీడీఎస్ రైస్‌ను ఎక్సపోర్ట్ డాక్యుమెంట్లలో ఎలా నివేదించారో సిట్ వెలికితీయనుంది. దోషులుగా తేలితే వెంటనే అరెస్టు చేసేందుకు సిట్‌కు పూర్తి అధికారం ఉంది. సాక్షులను, సంబంధిత డాక్యుమెంట్లను పూర్తిగా పరిశీలించి అవసరమైతే సీజ్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిట్‌కు అధికారాలను కల్పించింది.

గోకుల్ ట్రస్ట్ ద్వారనే సభ్యత్వ నమోదు

- యాదవ మహా సభ జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్

టీ మీడియా, డిశంబర్ 6,వెల్గటూర్:

మండల కేంద్రంలో యాదవుల సభ్యత్వ నమోదు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలొజిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవుల చైతన్యం అఖిల భారత యాదవ మహాసభ తోనే సాధ్యమవుతుందని,జిల్లాలో అఖిల భారత యాదవ మహాసభ అనుబంధంగా గోకుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసామని,దాని ద్వారనే మండలాల్లో యాదవ సంఘం కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతామని గ్రామశాఖ మండల శాఖ ఆధ్వర్యంలో గోకుల్ ట్రస్ట్ ను రిజిస్ట్రేషన్ చేశామని. సభ్యత్వ నమోదు గోకుల్ ట్రస్టు ద్వారానే జరుగుతుందని ట్రస్ట్ ద్వారా జిల్లాలో నిరుపేద యాదవులకు బాసటగా నిలుస్తూ,యాదవ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని, ఇప్పటికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోకుల్ ట్రస్ట్ ద్వారా అనేక మంది యాదవుల కు సాయం అందించిన ఘనత అఖిల భారత యాదవమహాసభకుందని అయన పేర్కొన్నారు. అలాగే జగిత్యాల జిల్లా యాదవుల్లో కొందరు తమ రాజకీయ స్వలాభం కోసం జిల్లాయాదవులను తాకట్టుపెట్టెదూరలోచనతో యాదవ సంఘం జిల్లా ఆడహక్ కమిటీ పేరుతో ఊరూర తిరుగుతూ సభ్యత్వ నమోదని ఒకొక్కరి వద్ద 200,రూపాయలు వసూలు చేస్తున్నారు అని జిల్లాలో పటిష్టంగా ఉన్న యాదవ కులం ఐక్యతను విచ్ఛిన్నం చేసేలా ఉన్నాయని వారి పై చర్యలు తీసుకుంటామనియాదవ కులం మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు అనిఅలాంటి వారి మాయమాటలు నమ్మి వారి ఊబిలో యాదవ కులస్థులెవరు పడకూడదని,క్షుణ్ణంగా పరిశీలించాలని యాదవులందరి